

హాలియాలో మాట్లాడుతున్న రజక, నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు

## సీఎం కేసీఆర్ పాలనలోనే వృత్తిదారులకు పూర్వ వైభవం

- రజక, నాయీబ్రాహ్మణ సంఘాల నాయకులు

హాలియా, నవంబర్ 27: సీఎం కేసీఆర్ పాలనలోనే వృత్తిదారులకు పూర్వవైభవం లభించిందని రజక, నాయీ బ్రాహ్మణ సంఘాల నాయకులు అన్నారు. సోమవారం హాలియాలోరజక సంఘం జిల్లా కన్వీనర్ పగిళ్ల సైదులు, నాయిబ్రహ్మణ సంఘ మండల అధ్యక్షుడు సురభి రాంబాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్‌కుమార్‌కు ఆయా సంఘాలు తమ సంపూర్ణ మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే కుల వృత్తిదారులను ఆదుకుంటున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ చేసిన మేలుకు కృతజ్ఞతగా ఈసారి ఎన్నికల్లో నియోజకవర్గంలోని రజక, నాయీబ్రాహ్మణులు కారు గుర్తుకు ఓటేయాలని వారు సూచించారు. నాయకులు నారాయణదాస్, అంజయ్య, జూపల్లి కృష్ణ, ఊరే సైదయ్య, అనుముల శ్రీను, సిద్దాంతి కృష్ణ, పాతనబోయిన ఓనమాలు, దుండిగల్ల నర్సింహ, రేబెల్లి వెంకటయ్య, జానకిరాములు, దుండిగల్ల వెంకటయ్య, మహేశ్వరపు రాంబాబు, రాచమల్లు అంజనేయులు, సురబి శేఖర్, నగేశ్, సురబి రమేశ్, వెంపటి శ్రీను, పుల్లయ్య, పురుషోత్తం, పేరూరి సతీష్ తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు

## బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ముదిరాజులు

- తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు

గుర్రంపోడ్,నవంబర్ 27: ముదిరాజుల ఆత్మగౌరవం కాపాడిన తెలంగాణ ప్రభుత్వానికి అండగా ఉంటామని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగయ్య ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు వెలుగు రవి ముదిరాజ్ అన్నారు. సోమవారం గుర్రంపోడులోని బీఆరెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ నల్లగొండ జిల్లా అధ్యక్షులు వెలుగు రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. పదేండ్ల పాలనలో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు తెచ్చి అన్ని వర్గాలను ఆదుకున్నట్లు తెలిపారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండా ప్రకాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతు తెలుపుతున్నామని ప్రకటించారు. కారు గుర్తుకు ఓటేసి ముదిరాజులు ఎమ్మెల్యే నోముల భగత్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చాడ చక్రవర్తి ముదిరాజ్, బద్రి యాదయ్య ముదిరాజ్, బోయిన యాదయ్య, మేకల వెంకన్న, పూల సహదేవ్, వెలుగు జలంధర్, పూల సైదులు, వెలుగు నవీన్, పులకరం వెంకటయ్య, పులకరం లక్ష్మణ్, పూల లచ్చయ్య, పులకరం వేలాద్రి, పులకరం రవి,పర్సనబోయిన వెంకన్న, కట్ట రమేష్, కట్ట నరసింహ, పూల శంకర్, చాడ రాంబాబు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భగత్ గెలుపు కోసం ప్రచారం

త్రిపురారం, నవంబర్ 27: ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. సోమవారం మండలంలోని త్రిపురారం, రూప్లాతండా, మాటూరు, పెద్దదేవులపల్లి, బాబుసాయిపేట, రాగడప గ్రామాల్లో కార్యకర్తలు, నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

# రైతు ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాలి

- సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం
- బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్



రాగడపలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, పక్కన ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్

త్రిపురారం, నవంబర్ 27: రైతుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న రైతు ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. సోమవారం మండలంలోని సత్యనారాయణపురం, నీలాయగూడెం, అంజనపల్లి, రాగడప, పలుగు తండా, లచ్చాతండా, కాపువారిగూడెం, కుంకుడుచెట్టు, రాగడప, మర్రిగూడెం, బెజ్జికల్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో రైతులు, మహిళలు మంగళహారతులు, బోనాలు, డప్పు చప్పుళ్లతో పూలవర్షంతో ప్రచారానికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వమంటేనే రైతుల ప్రభుత్వమని అన్నారు. కౌలురైతు చట్టం తెచ్చి రైతుల మధ్య చిచ్చు పెడుదామనుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం కావాలా, ప్రతి రైతు భూమి తన ఆధీనంలో ఉండేలా చేసిన ధరణిని తీసుకొచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలా అని ప్రజలను ప్రశ్నించారు. ఒక్కసారిగా ప్రజలంతా బీఆర్ఎస్ ప్రభుత్వానికే తమ ఓటు అని చెప్పడంతో అంజనపల్లిలో కేరింతల నడుమ మూకుమ్మడిగా బీఆర్ఎస్‌కు ఓటు వేస్తామనడం ఆనందదాయకమన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను తీసుకొచ్చి రాష్ట్రాన్ని సుభిక్షంగా నడుపుతున్న కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి కావాలంటే ప్రజలంతా ఈనెల 30న కారు గుర్తుపై ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరారు.

### సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

సంక్షేమ పథకాలే రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలోఎమ్మెల్యే భగత్‌తో కలిసి పాల్గొన్నారు. రైతు బాంధవుడిగా నిలిచిన సీఎం కేసీఆర్ వెంటే ప్రజలంతా ఉన్నారని పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటేసి భగత్‌కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం సుభిక్షం

బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. ఎమ్మెల్యే భగత్, ఎమ్మెల్సీ కోటిరెడ్డితో కలిసి ఆయన ఎన్నిక ప్రచారంలో పాల్గొన్నారు. త్రిపురారంలో 11 కొత్త పంచాయతీలను ఏర్పాటుచేసి అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని చెప్పారు. గిరిజనులకు పోడు భూమి పట్టాలను అందించడమే కాకుండా వాటికి రైతుబంధు, రైతుబీమా అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉండే ఎమ్మెల్యే భగత్‌ను ఆశీర్వదించాలన్నారు. కారు గుర్తుపై ఓటేసి భగత్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు నరేందర్, నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మాజీ చైర్మన్ కామెర్ల జానయ్య, త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రామారావు, శ్రీనివాస్‌యాదవ్, వెంకటాచారి, కలకొండ వెంకటేశ్వర్లు, మాద ధనలక్ష్మీవెంకటేశ్వర్లు, శ్యాంసుందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జయరాంనాయక్, వైస్ చైర్మన్ గుండెబోయిన్న వెంకన్నయాదవ్, గుండెబోయిన కోటేష్‌యాదవ్, సర్పంచ్‌లు శ్రీనివాస్, వెన్నల, బాజుమంగ్లానాయక్, రాత్ల నాగలక్ష్మి, రాందాసు, బాల్తి పద్మశ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షుడు సైదులు, యూత్ అధ్యక్షుడు కాంతారావు, ఎంపీటీసీలు గజ్జల నారాయణమ్మధర్మారెడ్డి, రవినాయక్, సయ్యద్, దస్తగిరి పాల్గొన్నారు.

### కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

త్రిపురారం: మండలంలోని అంజనపల్లికి చెందిన సర్పంచ్ బుర్రి వెంకయ్యతో పాటు 20 కుటుంబాలు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు రాజీ నామా చేసి బీఆర్ఎస్‌లో చేరాయి. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే భగత్, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గుంజ లింగయ్య, హనుమయ్య, శివ, శేఖర్, నాగరాజు, శ్రీనివాస్, శంకర్, వంశీ, గణేష్, భార్గవ్, ప్రకాశ్, ప్రసాద్, నర్సింహ ఉన్నారు. అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి చేరినట్లు వారు తెలిపారు.



సత్యనారాయణపురంలో ప్రచారానికి హాజరైన జనం



త్రిపురారంలో గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

## సోమేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే భగత్ ప్రత్యేక పూజలు



పేరూరు మల్లికార్జున్ స్వామి ఆలయంలో స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే భగత్‌కుమార్

హాలియా, నవంబర్ 27: అనుముల మండలం పేరూరులోని స్వయంభూ సోమేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం కార్తిక పౌర్ణమి కావడంతో ఆయన కుటుంబ సభ్యులతో కలసి తెల్లవారుజామునే శివాలయానికి వచ్చి స్వామివారికి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో దీపారాధనతో పాటు స్వామివారికి అభిషేకం, అర్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మల్లికార్జున స్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు చేసి స్వామివారి తీర్థప్రసాదా లను స్వీకరించారు. ఆలయ కమిటీ చైర్మన్ రాయనబోయిన రామలింగయ్య, సర్పంచ్ యడవల్లి సుధారాణి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణ, అజ్గర్, మక్బూల్, శంకర్, రామాంజి, మొగలయ్య, శోభన్‌బాబు, సాలయ్య, పిచ్చయ్య, ఉపేందర్, శేఖర్ తదితరులున్నారు.

## బీఆర్ఎస్‌కే మాదిగల మద్దతు

త్రిపురారం, నవంబర్ 27: మండలంలోని 20 గ్రామాల్లో ఉన్న మాదిగల మద్దతు బీఆర్ఎస్ పార్టీకేనని దళితబంధు జిల్లా డైరెక్టర్ మడుపు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం త్రిపురారంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 15 రోజులుగా మండలంలోని కార్యకర్తలుభగత్ గెలుపు కోసం తీవ్రంగా కృషిచేస్తున్నారని తెలిపారు. దళితులంతా కారు గుర్తు కు ఓటేసి భగత్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. సైదులు, రాములు, నాగయ్య, ఎల్లేష్, హుస్సేన్, విజయ్, శాంతిబాబు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే భగత్‌ను గెలిపిస్తాం

త్రిపురారం : దళితులందరూ ఎమ్మెల్యే నోముల భగత్‌కు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ మాదిగ రిజర్వేషర్ పోరాట సమితి మండలాధ్యక్షుడు సైదులు అన్నారు. సోమవారం త్రిపురారంలో నిర్వహించిన సమావేశంలో టీఎమ్మార్పీస్ భగత్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. టీఎమ్మార్పీస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీను, జాతీయ అధ్యక్షుడు పాపయ్య ఆదేశాల మేరకు ఆయన ఈ ప్రకటన చేశారు. లక్ష్మణ్, విజయ్, నాగయ్య, సైదులు, అంకెపాక నాగయ్య, బొజ్జ ఏసు, నాగరాజు, పాపయ్య, చంద్రయ్య, రమేష్ పాల్గొన్నారు.



త్రిపురారంలో మాట్లాడుతున్న దళిత సంఘం నాయకులు



త్రిపురారంలో ఎమ్మెల్యే భగత్‌కుమార్‌కు మద్దతు తెలుపుతున్న టీఎమ్మార్పీఎస్ నాయకులు